DD9 వాస్తవాలు పలుకు
# వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 07-06-2026

## త్రాగునీటి ఇబ్బందులకు చెక్



3

- రూ. 48 లక్షలతో మంచినీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన
- శివాలయం నుండి హిమగిరి నగర్ వరకు జలమండలి ఆధ్వర్యంలో నూతన లైన్
- ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ లక్ష్యం



# పింఛన్లు.. ఇప్పిస్తాం...?

## ఆసరా పేరున అడ్డగోలు వసూళ్లు...

- అధికార పార్టీ నాయకుల నిర్వాకం
- గతం లో వసూలు చేసిన వాటికే దిక్కులేదు,
- కొత్త పింఛన్లు అనగానే మల్ల మొదలైన దందా..
- ఇదివరకే డబ్బులు ఇచ్చిన వారిలో చిగురిస్తున్న ఆశలు.

ప్రజా పాలనలో ఆ పార్టీ శ్రేణుల తీరు ఔరా అనిపిస్తోంది. మేమున్నాం... మీకు పింఛన్లు ఇప్పిస్తాం అంటూ అపార్టీ నాయకులు ప్రజల చుట్టూ వేస్తున్న చక్కర్లు చూస్తున్న వారు....అబ్బా ఇంత గొప్ప ప్రజా సేవకులు ఎక్కడైనా ఉంటారా అనుకుంటారు. ఆలా అనుకుంటే పప్పులో కాదు తప్పులో కాలు వేసినట్టే. నవ్వి పోదురు గాక మాకేంటి అన్న రీతిన సాగుతోంది ప్రజా పాలనలో క్షేత్ర స్థాయి నాయకుల రీతి, అమాయకులైన అడవి బిడ్డల ను మోసం చేసే వారికి అడ్డు అదుపు లేకుండా పోతోంది.

2

మహాదేవపూర్ జూన్ 6 ( డిడి 9 వార్త )

## ములుగు గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం

- కాకులమర్రి లక్ష్మణ్ బాబు
- ప్రజా సమస్యలపై పోరాడి బీఆర్ఎస్ ను బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు



3

## బాధితులకు న్యాయం.. నేరస్తులకు శిక్ష

- పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరగాలి: సీపీ అంబర్ కిశోర్ ఝా
- కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశం



4




# పింఛన్లు..... ఇప్పిస్తాం...?

- **ఆసరా పేరున అడ్డగోలు వసూళ్లు...**
- **అధికార పార్టీ నాయకుల నిర్వాకం**
- **గతం లో వసూలు చేసిన వాటికే దిక్కులేదు,**
- **కొత్త పింఛన్లు అనగానే మల్ల మొదలైన దందా..**
- **ఇదివరకే డబ్బులు ఇచ్చిన వారిలో చిగురిస్తున్న ఆశలు.**

**మహాదేవపూర్ జూన్ 6 ( డిడి 9 వార్త )**

ప్రజా పాలనలో ఆ పార్టీ శ్రేణుల తీరు ఔరా అనిపిస్తోంది. మేమున్నాం... మీకు పింఛన్లు ఇప్పిస్తాం అంటూ అపార్టీ నాయకులు ప్రజల చుట్టూ వేస్తున్న చక్కర్లు చూస్తున్న వారు....అబ్బా ఇంత గొప్ప ప్రజా సేవకులు ఎక్కడైనా ఉంటారా అనుకుంటారు. ఆలా అనుకుంటే పప్పులో కాదు తప్పులో కాలు వేసినట్టే. నవ్వి పోదురు గాక మాకేంటి అన్న రీతిన సాగుతోంది ప్రజా పాలనలో క్షేత్ర స్థాయి నాయకుల రీతి, అమాయకులైన అడవి బిడ్డల ను మోసం చేసే వారికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. దశాబ్ద కాలంగా ఆసరా కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్న ఆ అభాగ్యుల కళలు నెరవేరుతాయో... కళ్ళలు గానే మిగిలిపోతాయో ఈస్వరేచ్చ.... కానీ ఆ దళారుల పంట పండుతుంది అనేది మాత్రం యదార్థమే. ఇప్పటికే వేలాది రూపాయలు అప్పనంగా అప్పజెప్పిన అమాయకులకు ఆసరా పింఛన్లు లభించేలా, ఈ ప్రాంత నాయకులు,మరీ ముఖ్యంగా షాడో సీఎం గా కొనయాడబడుతున్న గొప్ప నేత చొరవ తీసుకుంటాడని,మాకు పింఛన్లు తప్పక వస్తాయని అడవి బిడ్డలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఆ బిడ్డల ఆశలు నెరవేరుతాయో, అడియా శలుగానే మిగిలిపోతాయో ఆ మహా నాయకుని ఆలోచనకే ఎరుక.

# జర్నలిస్టుల సమావేశం విజయవంతం చేయండి

- **ఐజెయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, సతీష్, శ్యామ్,**

**భూపాలపల్లి జూన్ 6 ( డిడి 9 వార్త )**



జర్నలిస్టుల వృత్తి భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణ తో పాటు జిల్లాలోని పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలనే లక్ష్యంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9న కాళేశ్వరంలో జిల్లా స్థాయి జర్నలిస్టుల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ లు తెలిపారు.

మంగళవారం ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ మహాసభకు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుమాధవ్, కంకనాల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, గృహ స్థలాల కేటాయింపు, పెన్షన్, బీమా సదుపాయాలు, సంక్షేమ పథకాలు, వృత్తిపరమైన సమస్యలు, మీడియా రంగంలో నెలకొంటున్న సవాళ్లు, డిజిటల్ మీడియా యుగంలో జర్నలిస్టుల బాధ్యతలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై తీర్మానాలు ఆమోదించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఒకే వేదికపై చర్చించి వాటి పరిష్కారానికి సమిష్టి పోరాట కార్యాచరణ రూపొందించడంతో పాటు సంఘ బలోపేతం, సభ్యత్వ నమోదు, జర్నలిస్టుల ఐక్యత, వృత్తి గౌరవ పరిరక్షణ, యువ జర్నలిస్టులకు ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన, వృత్తి పరిరక్షణ దిశగా కీలక మైలురాయిగా నిలవనున్న ఈ మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులందరూ పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు వెల్లడించి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..

# రూ.48 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం

- **హిమగిరి నగర్‌లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జూన్ 6 డిడి 9 వార్త**

బండ్లగూడ జాగీర్ పరిధిలోని పలు కాలనీల తాగునీటి సమస్యల పరిష్కారం కోసం జలమండలి ఆధ్వర్యంలో రూ.48 లక్షల వ్యయంతో నూతన మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. హిమగిరి నగర్‌లోని శివాలయం నుంచి రోడ్డు నంబర్7 వరకు చేపట్టనున్న ఈ పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పైప్‌లైన్ నిర్మాణం పూర్తయితే ప్రాంత ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,జలమండలి జీఎం లక్ష్మి ,డీజీఎం జవహర్ అలీ,కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- **బంజేరుపల్లి గ్రామ సర్పంచ్ కంచం రఘు**

**ములుగు, డీ డీ 9 వార్త :**

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని బంజరు పల్లి గ్రామ సర్పంచ్ కంచం రఘు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని బంజరు పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పరంసింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచి వార్డు సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణము పాడైపోతే మానవ మనుగడ కష్టమని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడంలో మొక్కలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు. అలాగే ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని, ప్లాస్టిక్ కవర్లతో మూగజీవాలు ప్రాణం కోల్పోవడమే గాక భూగర్భ జలాలు తగ్గిపోతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# అధికారుల కృషితో ప్రజా దర్బార్ సక్సెస్

- **తాసిల్దార్ ఎంపీడీవో కార్యదర్శిల కృషి ఫలితం**

**ములుగు, జూన్ 6, డీ డీ 9 వార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బూరుగుపేట గ్రామంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమం అధికారుల కృషి ఫలితంగా విజయవంతమైంది. ప్రజా దర్బార్ సభ సక్సెస్ కావడంతో మంత్రి సీతక్క అధికారులను, స్థానిక కాంగ్రెస్ నాయకులను అభినందించింది. ప్రజా దర్బార్ కార్యక్రమం తేదీ ఖరారు కావడంతో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ల ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మార్వో గిరిబాబు, ఎంపీడీవో రాజు, బూరుగు పేట గ్రామానికి చేరుకుని రెండు రోజుల ముందుగానే ప్రణాళిక తయారు చేసుకొని ఏర్పాట్లు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి తీగల రజిత ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేసుకున్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ములుగు డిఎస్పి ఎన్. రవీందర్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు బందోబస్తు నిర్వహించారు.



# రామగుండానికి కీర్తి తెచ్చిన మహిళా కానిస్టేబుల్

- **యోగా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన శ్రీలతకు సీపీ సత్కారం**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 06 (డిడి9 వార్త):**

3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు గౌరవం తీసుకువచ్చిన మహిళా కానిస్టేబుల్ శ్రీలత ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఘనంగా సత్కరించారు.

హర్యానాలోని కర్నాల్ లో మే 23న నిర్వహించిన 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 3545 సంవత్సరాల వయో విభాగం యోగా పోటీల్లో శ్రీలత ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి శాఖకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన విద్యార్థుల నమోదు కోసం విస్తృత ప్రచారం

- **ఎండను లెక్కచేయని ఉపాధ్యాయులు**
- **ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారీగా పర్యటనలు**

**గోవిందరావుపేట,జూన్ 6(డిడి 9వార్త)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు), కర్లపల్లి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విస్తృతంగా పర్యటించింది. ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలతో పాటు రోహిర్, శంకర్‌రాజుపల్లి తదితర గ్రామాల్లో ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా పలు గ్రామాల్లో నూతన విద్యార్థులను నమోదు చేసుకుని, మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరేలా తల్లిదండ్రులను ప్రోత్సహించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు.

# ములుగు గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం

- **కాకులమర్రి లక్ష్మణ్ బాబు**
- **ప్రజా సమస్యలపై పోరాడి బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు**

**గోవిందరావుపేట, జూన్ 6(డి డి 9వార్త)**



రాబోయే రోజుల్లో ములుగు గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. గోవిందరావుపేట మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆహ్వానం మేరకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలులో విఫలమై ప్రజలను, రైతాంగాన్ని మోసం చేస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గెలిచిన సర్పంచ్‌లకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి హక్కుల సాధన కోసం ముందుండి పోరాడతానని లక్ష్మణ్ బాబు తెలిపారు. ములుగు నియోజకవర్గంలోని సర్పంచ్‌లు ఐక్యంగా ఉండి గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

రాబోయే రెండున్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ లకావత్ చందూలాల్, మాజీ ఉపసర్పంచ్ అల్లమనేని హనుమంతరావు, సర్పంచ్‌లు భూక్య సీతారాం, మాలోత్ గాంధీ, ధరావత్ రాకేష్, బొల్లం ప్రసాద్, కాంపాటి కృష్ణ, పూర్ణచందర్, గోవిందరావుపేట మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మోహన్ రాథోడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఇబ్బందులకు చెక్

- **రూ. 48 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన**
- **శివాలయం నుండి హిమగిరి నగర్ వరకు జలమండలి ఆధ్వర్యంలో నూతన లైన్**
- **ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ లక్ష్యం**
- **ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ జూన్ 06 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధిలోని పలు కాలనీల ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చేందుకు జలమండలి ఆధ్వర్యంలో నూతన పైప్‌లైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. హిమగిరి నగర్ లోని శివాలయ టెంపుల్ నుండి రోడ్ నెంబర్ 07 వరకు త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ రూ.48 లక్షల నిధులను మంజూరు చేసింది.ఈ పనులకు రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా శంకుస్థాపన చేశారు. ప్రజలకు నాణ్యమైన నీటిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ఈ నూతన పైప్‌లైన్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో చాలా కాలంగా ఉన్న మంచినీటి



సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని,ప్రజలందరికీ నిరంతరం,నాణ్యమైన త్రాగునీటిని అందించడమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. పనులను వేగంగా పూర్తి చేసి స్థానికులకు త్వరగా నీటి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,జలమండలి జీఎం లక్ష్మి,డీజీఎం జవహర్ అలీ,వాటర్ బోర్డ్ సిబ్బందితో పాటు,వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల హక్కులపై నిరంకుశ వైఖరి వద్దు

- **రిజిస్ట్రేషన్ల నిలుపుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు**
- **సింగరేణి యాజమాన్యంపై బీజేపీ నేత మొలుమూరి శ్రీనివాస్ విమర్శలు**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 06 (డిడి9 వార్త):**



రామగిరి మండలంలో సింగరేణి యాజమాన్యం భూనిర్వాసితుల పట్ల అనుసరిస్తున్న వైఖరి నిజాం పాలనను తలపించే విధంగా ఉందని బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ విమర్శించారు.

భూనిర్వాసితులు తమ వ్యక్తిగత అవసరాల కోసం, ముఖ్యంగా కుటుంబ అత్యవసర ఖర్చులు, వివాహాలు, వైద్య చికిత్సల నిమిత్తం తమ ఆస్తులను విక్రయించుకోవాలనుకున్నా రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కలెక్టర్ ఆదేశాల పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడ్డుకోవడం అధికారుల నిరంకుశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఒక సర్వే నంబర్‌లో కొంత భూమి మాత్రమే అవసరమైనప్పటికీ, మొత్తం సర్వే నంబర్‌కు చెందిన భూములపై రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం అన్యాయమన్నారు. అలాగే 10 నుంచి 15 సంవత్సరాల క్రితం పునరావాసంలో భాగంగా భూనిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లు, భూముల రిజిస్ట్రేషన్లను కూడా అడ్డుకోవడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

భూనిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తీగల శ్రీధర్, మేరుగు శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.





# బాధితులకు న్యాయం.. నేరస్తులకు శిక్ష

- **పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరగాలి: సీపీ అంబర్ కిశోర్ ఝా**
- **కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశం**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 06 (డిడి9 వార్త):**

నేరస్తులకు శిక్ష పడడంలో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలపై జరిగే నేరాలు, ఆస్తి సంబంధిత కేసులు, శారీరక దాడుల కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్‌బీడబ్ల్యూలు, సమన్ల అమలులో నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిందితుల ఆస్తుల జప్తు వంటి చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక మరియు వైద్య ఆధారాలను సమగ్రంగా సేకరించి కోర్టుకు సమర్పిస్తేనే నేర నిరూపణ శాతం పెరుగుతుందని తెలిపారు. కాంటెస్టెడ్ కేసుల్లో బాధితులతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ వారికి భరోసా కల్పించాలని, నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులను సీపీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు, ఎస్ఐ వినీత, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సర్పంచ్ పోకల శ్రీనివాస్

**జనగామ జూన్ 6 (డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్పంచ్ పోకల శ్రీనివాస్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్థులతో విస్తృతంగా చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లికార్జున రావు గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, పారిశుధ్యంపై మాట్లాడారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రస్తావించిన సమస్యలు, సూచనలను అధికారులు నమోదు చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, ఉపసర్పంచ్ చింత నరేష్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై జీఎం ఫోకస్

- **సమస్యల పరిష్కారమే లక్ష్యం**
- **కార్మిక సంక్షేమానికి పెద్దపీట**
- **సమస్యలు వినడమే కాదు.. పరిష్కారానికీ హామీ**



**పెద్దపల్లి బ్యూరో, జూన్ 06 (డిడి9 వార్త):**

రామగుండం ఏరియా 1 జీఎం కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘ ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం జీఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ..., ఏప్రిల్ నెలలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలు ఇప్పటికే అమలయ్యాయని, మిగిలిన సమస్యలను కూడా సానుకూల వాతావరణంలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు ఉత్పత్తి లక్ష్యాల సాధన, కార్మిక సంక్షేమం కోసం యాజమాన్యం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

సమావేశంలో భద్రతా పరికరాల సరఫరా, గనుల్లో లైటింగ్ సౌకర్యాల కల్పన, కార్మిక కాలనీల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం, ఓసీపీ 5లో ఖాళీ పోస్టుల భర్తీ, కొత్త యంత్రాల ఏర్పాటు, ఏరియా ఆసుపత్రిలో వైద్య సదుపాయాల మెరుగుదల, జీఎం కార్యాలయ మరమ్మతులు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, కార్మిక సంఘ నాయకులు, అధికారులు, యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఓఆర్ఆర్ పై స్టంట్లు,ర్యాష్ డ్రైవింగ్

- **ఐదుగురు యువకులు పోలీసులకు చిక్కారు**
- **కారు స్వాధీనం,డ్రైవర్‌తో పాటు యజమాని సహా ఐదుగురిని నార్సింగి పోలీసులకు అప్పగింత**

**రాజేంద్రనగర్,జూన్ 6 డిడి 9 వార్త**

ఔటర్ రింగ్ రోడ్ పై ప్రమాదకరంగా స్టంట్లు చేస్తూ, ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన యువకులపై పోలీసులు చర్యలు చేపట్టారు.సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు,ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేపట్టిన రాజేంద్రనగర్ పోలీసులు సంబంధిత వాహనాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.గత శుక్రవారం

రాత్రి ఓఆర్ఆర్ పై ప్రమాదకర రీతిలో కారు నడుపుతూ స్టంట్లు చేసిన ఘటనకు సంబంధించి TS35H5397 నంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో వాహనంతో పాటు అందులో ప్రయాణించిన వ్యక్తులను నార్సింగి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు.

**పోలీసులు అదుపులోకి తీసుకున్నది వీళ్లనే**

ఎం.డి. సోహెబ్ (డ్రైవర్)
ఎం.డి.సమీర్ (వాహన యజమాని)
ఎం.డి.నవాజ్
షహెబాజుల్లా
జాహెద్ ఖదీర్

ఉన్నారు.ఓఆర్ఆర్ పై స్టంట్లు, ర్యాష్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# డంప్ యార్డ్ సమీపంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం

- **శంషాబాద్‌లో కలకలం**
- **3-5 రోజుల క్రితమే మృతి చెందినట్లు అనుమానం**

**రాజేంద్రనగర్,జూన్ 6 డిడి 9 వార్త**

శంషాబాద్ డంప్ యార్డ్ సమీపంలోని ఆర్కే గార్డెన్ లేఅవుట్‌లో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. శనివారం మధ్యాహ్నం డయల్ 100కు అందిన సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న ఆర్జీఐఏ పోలీసులు ఖాళీ స్థలంలోని చెట్టు కింద మహిళ మృతదేహాన్ని గుర్తించారు.

పోలీసుల వివరాల ప్రకారం.. మృతురాలి వయస్సు సుమారు 28 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండొచ్చని భావిస్తున్నారు. ఆమె స్కై బ్లూ రంగు టాప్, డార్క్ బ్లూ రంగు లెగ్గింగ్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండగా,తల,చేతుల భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు పోలీసులు తెలిపారు.ప్రాథమిక అంచనాల ప్రకారం మహిళ 3 నుంచి 5 రోజుల క్రితమే మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి



మార్చురీకి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఆర్జీఐఏ పోలీసులు మృతురాలి గుర్తింపు,మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.



## ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

**భద్రాచలం, జూన్ 6 డిడి9 వార్త**

గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 80వ జయంతి సందర్భంగా భద్రాచలంలో భద్రాద్రి స్వరాంజలి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన సోలో పాటల పోటీల్లో పాల్గొని గెలుపొందిన 10 మంది విజేతలకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం నగదు బమతులను, జ్ఞాపికలను అందజేశారు. ప్రధమ బమతి కింద రూ.15 వేల నగదును భద్రాచలంకు చెందిన మురళీ, రెండో బమతిని హైదరాబాద్‌కు చెందిన వినయ్ రూ.10 వేలు, రెడ్డిపాలెం గ్రామంకు చెందిన పెద్దిరాజు రూ.5 వేల తృతీయ బమతిని అందుకున్నారు. అలాగే మహిళల్లో విజయవాడకు చెందిన మాధవి రూ.15 వేలు ప్రధమ బమతి, కృష్ణవేణి ద్వితీయ బమతి కింద రూ.10 వేలు, పూజారి జ్యోతి రూ.5 వేలు తృతీయ బమతిని అందుకున్నారు. మరో నాలుగు కన్సోలేషన్ బహుమతులు కింద రూ.2,500 చొప్పున అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పూనం కృష్ణ దొర, తిప్పిన సిద్ధులు, తాండ్ర వెంకట రమణారావు, బీవీ రమణారెడ్డి అనుమాండ్ల నాగరాజు,నాగేశ్వరరావు, మణుగూరు కురీ నాగేశ్వరరావు,ఆవుల నరసింహారావు పాల్గొన్నారు .





# ఏది స్వచ్ఛత... స్పష్టత..?!!

- మేడారంలో ప్లాస్టిక్ నిషేదం ఏది,,,?
- అడవంతా కుప్పలు,తెప్పలుగా ప్లాస్టిక్,చెత్త, చెదారమె
- ఎవరికి పట్టేను అడవితల్లి సొద
- ప్లాస్టిక్ నిషేదం ప్రచారాలకె పరిమితమా..?
- పర్యావరణ కమిటీలు సైతం చేతులెత్తేసినవి
- అటవీశాఖ అధికారులైతె అసలుకె బేదనె వధంగా మారె
- భవిష్యత్తు తరాలభవిష్యత్తు ప్లాస్టిక్ మయమెనా...?
- నేడె ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**ఏటూరునారం,క్రైం, డి డి 9 వార్త జూన్ 06**

ఏది స్వచ్ఛత,ఎక్కడ స్పష్టత అని సర్వత్ర ప్రశ్నిస్తున్నారు దీనిపై ఏండ్లు గడుస్తున్నా స్పష్టత ఇవ్వలేకపోతున్నారు. ప్లాస్టిక్ వాడకం నిలిపివేస్తె బాగుంటుంది అన్నివిధాలుగ విగాతం కలుగుతుందని మొదలు వేలాదిమంది భక్తులు వచ్చేచొట నుంచె ప్రారంభించాలని నిర్ణయించెను, కాని ప్లక్సీలు పట్టుకుని ర్యాలీచేసి వదిలేశారు మేడారంలొ ఎక్కడ చూసిన ప్లాస్టిక్ కవర్లు,గ్లాసుల అమ్మకమె చేస్తున్నారు.వ్యాపారస్తులు వినడంలేదు ప్లాస్టిక్



నిషేదమనెది చేతెలెత్తెసెను,జాతర పరిసరాల్లొ విడిదికోసం చెట్లకింద దిగిన వేలాది మంది భక్తులు వంటావార్పు చేసివ్యర్థాలు,ప్లాస్టిక్ గ్లాసులు కవర్లు పడవేసి వెల్తున్నారు, చెట్లకింద అడవిలొ పారిశు ద్యం పెరుకు పొయింది ప్లాస్టుక్ భూతంపెరిగింది దుర్వాసన వెదల్లుతుంది ఇప్పుడెవరు భక్తులనుకాపాడుతారు అడవినుంచి ఆప్లాస్టిక్ ని పారిశుద్యాన్ని తొలగించె పనుపనులు చేపడుతారు ఇటు మేడారం కార్యదర్సి, పట్టింపు లేట్లుగ ఉండె గ్రామపంచాయితీ పట్టనట్లుంది,అటవీశాఖ పట్టనట్లుంది అటవి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగ,మకెందుకు అన్నట్లుగ ఉన్నారు అనె ఆరోపనలు వస్తున్నాయి,నేడు ప్రపంచ పర్యావరణ దినొత్సవం ఆలొచన చేయండి పెద్ధమనసుతొ అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



## హరికృష్ణ ముదిరాజ్ మృతి కేసులో న్యాయం చేయాలి

**జనగామ జూన్ 6(డిడి 9వార్త ) బ్యూరో**

వికారాబాద్ జిల్లా జీవంగి గ్రామానికి చెందిన తలారి హరికృష్ణ ముదిరాజ్ మృతి కేసును హత్యగా నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కోడంగల్‌లో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఘటన జరిగి 40 రోజులు గడిచినా దర్యాప్తులో పురోగతి లేదని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నాం

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం, జూన్ 6 , డిడి9**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ మరియు గురుకులాలు, ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మెనూ ప్రకారము నాణ్యమైన భోజనంతో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం



జిల్లాలోని 115 ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాలు, పి ఎం హెచ్ హాస్టల్స్, 32 గురుకుల విద్యాలయాలలో తాజా కూరగాయలు, ఇతర రకాల పండ్లు, స్కిన్లెస్ చికెన్, మటన్ సరఫరా చేయుటకు మరియు క్యాటరింగ్, స్వైపింగ్ శానిటేషన్ కొరకు కమిటీ సభ్యులు, సరకులు సరఫరా చేసే ఏజెన్సీ దారుల సమక్షంలో టెండర్ బాక్స్ తెరిచి టెండర్ ప్రక్రియ నిర్వహించారు. ఈ టెండరు ప్రక్రియలో 278 మంది టెండర్లు దాఖలు చేయగా తక్కువ ధరకు కోట్ చేసిన వారికి టెండర్లు దక్కాయి. అనంతరం పీవో రాల్ మాట్లాడుతూ టెండరు నిబంధనల ప్రకారం సరుకులు, మాంసం, పండ్లు, కూరగాయలు నిర్ణీత సమయంలో నాణ్యతతో కూడినవి సరఫరా చేయాలని, నాసిరకమైనవి సరఫరా చేసినట్లు ఫిర్యాదులొస్తే శాఖపరమైన చర్యలతో పాటు మూడు సంవత్సరాలు గిరిజన విద్యా సంస్థల్లో ఎక్కడ టెండరు దాఖలు చేయకుండా బ్లాక్ చేస్తామని పేర్కొన్నారు. శాసన సభ్యులు, అధికారులు ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో తాజా సరుకులు కాకుండా నాసిరకంగా ఉండేవి కనిపిస్తే ఏజెన్సీ దారులకు అక్కడికక్కడే బ్లాక్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, డి ఎం జిసిసి సమ్మయ్య, ఏ సి ఎం ఓ రమేష్, భద్రాచలం ఏటిడిఓ అశోక్ కుమార్, చంద్ర మోహన్, సత్యవతి, భారతీదేవి పాల్గొన్నారు.



## వృధాగా పోతున్న మిషన్ భగీరథ మంచినీరు

**జూన్ 6 డిడి 9 వార్త దుమ్ము-గూడెం**

దుమ్ముగూడెం మండలం ములకపాడు పంచాయతీ ఆఫీస్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవడంతో మంచినీరు భారీగా వృధా అవుతుంది. పైప్ లైన్ లీకులు అవ్వకుండా గట్టి చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ములకపాడు గ్రామస్తులు కోరుతున్నారు

## వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం

**బోనకల్, జూన్ 06,(డీడీ9 వార్త) :**

మండల కేంద్రంలోని వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట భవనము నందు శనివారం మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం తెల్లాకుల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది.ఈ సంవేశానికి హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం మదిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు ముదిగొండ మండలం వెంకటాపురంలో జరిగే జిల్లా మహాసభకు బోనకల్ మండలం వివిధ గ్రామాల నుండి వ్యవసాయ కార్మికులను ఈ మహాసభకు తరలించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల నుండి చేసిన వివిధ పోరాటాలు పై సమీక్ష జరగబోయే మూడు సంవత్సరాలకు మన కర్తవ్యాలు చర్చించడం



జరుగుతుందని తెలియజేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం రాజ్యం, మండల ఉపాధ్యక్షులు కొండా నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బాబు, కొంగర భూషయ్య, బోయినపల్లి గురవయ్య, చింతాల నాగేశ్వరరావు, యేసుపోగు బాబు, కొమ్మినేని పురుషోత్తం హాజరయ్యారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై డీఎంహెచ్ఓకు ఫిర్యాదు

- అధిక రుసుములు, అనవసర పరీక్షలపై చర్యలు తీసుకోవాలి
- జిల్లా వైద్యాధికారి స్వర్ణకుమారిని కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు
- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన
- క్రాంతి వర్మ



రాజేంద్రనగర్,జూన్ 6 డిడి 9 వార్త

రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక రుసుములు వసూలు చేస్తున్నాయని ఆరోపిస్తూ కామన్ ప్లాట్‌ఫామ్(ఎన్‌జీవో) ప్రతినిధి క్రాంతి వర్మ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం 2010 ప్రకారం ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి తమ సేవల రేట్లను తెలుగు, హిందీ,ఇంగ్లీష్ భాషల్లో ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ, చాలా ఆసుపత్రులు ఈ నిబంధనను పాటించడం లేదని పేర్కొన్నారు. అదేవిధంగా చిన్న చిన్న పరీక్షలకు సైతం అధిక మొత్తంలో బిల్లులు వసూలు చేయడం,అనవసర వైద్య పరీక్షలు సూచించడం,బిల్లింగ్ వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం,అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకుని రోగులపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా క్రాంతి వర్మ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని,నిబంధనలు పాటించని సంస్థలపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రోగుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక జిల్లా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని,దీనికోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.15 రోజుల్లోగా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా వివరాలు కోరనున్నట్లు క్రాంతి వర్మ తెలిపారు.



# ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలి: కడియం

జనగామ జూన్6 (డిడి 9 వార్త ) బ్యూరో

ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రతిపక్షాలకు అనుకూలమైన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. రఘునాథపల్లి మండలం నిడిగొండలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేది స్వేచ్ఛాయుత ఎన్నికలేనని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.1,420 కోట్లతో వివిధ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. సాగునీరు, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిర్మించిన ఏడు సబ్‌స్టేషన్లను ఈ నెల 9న ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య రూపొందించిన 'బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్'ను ఆవిష్కరించి బీఎల్ఏలకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, గండ్ర వెంకట్రాం రెడ్డి ధన్వంతి, మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి గుడి వంశీధర్ రెడ్డి, కొళ్ల రావిగౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు

- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్

భద్రాచలం, జూన్ 6 , డిడి9 వార్త

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే గంజాయి, మత్తు పదార్థాలు తీసుకోవడం జరిగే అనర్ధాలను గుర్తించి ప్రజలు దూరంగా ఉండాలని భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం తెల్లవారుజామున భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ, రెవిన్యూ కాలనీల్లో భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 37 ద్విచక్ర వాహనాలను, 02 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో డీఎస్పీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ఆపరేషన్ లో భద్రాచలం సీఐ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిఆర్పిఎఫ్ సిబ్బంది, ట్రాఫిక్ స్టేషన్ల సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

- 24 గంటల్లో కేసు ఛేదించిన అత్తాపూర్ పోలీసులు



రాజేంద్రనగర్,జూన్ 6 డిడి 9 వార్త

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యను దారుణంగా హత్య చేసిన భర్తను పోలీసులు 24 గంటల్లో అరెస్ట్ చేశారు. కుటుంబ కలహాలు,భార్య ప్రవర్తనపై అనుమానమే ఈ హత్యకు కారణమని దర్యాప్తులో తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లాకు చెందిన అవినాష్ ఇర్వాజీ కల్నే (37) ప్రస్తుతం అత్తాపూర్ తేజస్విని నగర్‌లో నివాసం ఉంటూ ఆటో డ్రైవర్,మేస్త్రీగా పనిచేస్తున్నాడు.2013 లో సోని అలియాస్ కోమల్‌తో వివాహం కాగా,వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రారంభంలో దంపతులు సంతోషంగా జీవించినప్పటికీ, తరువాత కుటుంబ కలహాలు పెరిగాయి.మద్యం సేవిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తున్న నిందితుడు భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకోవడంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. గతంలో కూడా భార్యపై దాడి చేసిన కేసులో అతను జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. కిటికీ ద్వారా ఇంట్లోకి ప్రవేశించి హత్య జూన్ 5 తెల్లవారుజామున 4 గంటల సమయంలో తేజస్విని నగర్‌లోని శ్యామల రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో కిటికీ ద్వారా ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు, కత్తితో భార్యపై దాడి చేశాడు. అనంతరం కూరగాయల కత్తి, వెజిటబుల్ పీలర్,ఇనుప రాడ్‌తో తీవ్రంగా కొట్టి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మృతురాలి కేకలు విని స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసు బృందాన్ని అభినందించిన ఉన్నతాధికారులు డీసీపీ రాజేంద్రనగర్ జోన్ ఎస్. శ్రీనివాస్ ఐపీఎస్,ఏసీపీ టి.శ్రీనివాస్,అత్తాపూర్ ఎస్‌హెచ్‌ఓ కె.నాగేశ్వరరావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందం నిందితుడిని అరెస్ట్ చేసింది. కేసును వేగంగా ఛేదించిన పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను రోడ్డెక్కిస్తే సీజ్

- భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరిక



భద్రాచలం , జూన్ 3 , డిడి9 వార్త.

పిల్లల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ఫిట్‌నెస్ లేని విద్యా సంస్థల బస్సులు రోడ్లపై కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. మణుగూరులోని స్నేహ గార్డెన్స్‌లో మణుగూరు డివిజన్ పరిధిలోని విద్యా సంస్థల యాజమాన్యాలు, స్కూల్ బస్సు డ్రైవర్లు మరియు సహాయకుల కోసం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణాలు చాలా విలువైనవని, వారి భద్రతను కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యాలు, డ్రైవర్లు మరియు రవాణా శాఖపై సమానంగా ఉందన్నారు.

**డ్రైవర్ల మైండ్‌సెట్ మారాలి**

రోడ్డు ప్రమాదాలకు వాహన పరిస్థితి మాత్రమే కారణం కాదని, డ్రైవర్ల మానసిక స్థితి కూడా కీలకమని పుల్లయ్య స్పష్టం చేశారు. "సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించడం, నిద్రమత్తు, అతివేగం, కోపం.. ఇవన్నీ ప్రమాదాలకు దారితీస్తాయి. డ్రైవర్లు ప్రశాంతంగా, అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకుంటే ఎన్నో ప్రమాదాలను నివారించవచ్చు" అని ఆయన సూచించారు.

**పాఠశాల బస్సులకు తప్పనిసరి నిబంధనలు**

బస్సులకు కచ్చితంగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, ఇన్సూరెన్స్, పీయూసీ ఉండాలి. ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, స్పీడ్ గవర్నర్, జీపీఎస్ ఉండటం తప్పనిసరి.స్కూల్ బస్సు డ్రైవర్లకు కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలి, వారి వయస్సు 60 ఏళ్లు మించకూడదు.15 ఏళ్లు పైబడిన పాత బస్సులను విద్యార్థుల రవాణాకు వినియోగించకూడదు.విద్యార్థులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు సహాయకులు (అటెండెంట్) అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి.

**లక్ష్యం 'అరైవ్-అలైవ్'**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అరైవ్‌అలైవ్' కార్యక్రమం ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను నివారించి, అందరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడమేనని పుల్లయ్య తెలిపారు.